నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 20 అక్టోబర్ 2023 FRIDAY, OCTOBER 20, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES



చొప్పదండి: మల్లన్నపల్లిలో స్థానికులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

..12లో

# పేదల సంక్షేమమే మా ధ్యేయం

- ఆదరిస్తే మరింత అభివృద్ధి చేస్తా
- ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దు
- చొప్పదండి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్
- ఆరు గ్రామాల్లో జోరుగా ప్రచారం
- బ్రహ్మారథం పట్టిన ప్రజలు



## పేదింటికి ధీమా..

# కేసీఆర్ బీమా

## బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో విప్లవాత్మక పథకం



- నిరుపేదలకు అండగా 'సామూహిక ఉచిత జీవిత బీమా'
- రైతు బీమా తరహాలో అమలుకు నిర్ణయం
- ఏ కారణంతో చనిపోయినా రూ.5లక్షల బీమా సొమ్ము
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు 10 లక్షల కుటుంబాలకు భరోసా

..మధ్యపేజీలో

### అందరికీ ఉపయోగపడుతది



కేసీఆర్ సార్ అనుకున్నడంటే ఎన్ని కష్టాలొచ్చినా అమలు చేసి తీరుతడు. ఇప్పటి వరకు ఎన్ని పథకాలు చూసినం. కొన్ని చెప్పని పథకాలు కూడా చేసి చూపించిండు. చెప్పినవి కూడా చేసిండు. ఇపుడు కేసీఆర్ బీమా పథకం అమలు చేయడం కేసీఆర్ సార్‌కు పెద్ద లెక్కకాదు. తప్పక చేస్తడని నమ్మకం ఏర్పడింది. నిన్న మ్యానిఫెస్టోలో ఏం చెబుతడో అని కోట్లాది మంది ఆత్రుతతో ఎదురు చూసింద్రు. చాలా మంది పథకాలు మ్యానిఫెస్టోలో పెట్టి పేదలకు అండగా నిలబడుతనని చెప్పకనే చెప్పిన్రు. ఇలాంటి పథకం అన్ని రాష్ట్రాల్లో అమలు కావల్సిన అవసరం ఉన్నది. వైట్ రేషన్ కార్డు ఉన్న వాళ్లకే కాకుండా నిరుపేదలు ఎవరున్నా వారికి ఇచ్చేలా చూడాలి.

**- కొత్తపేట తిరుపతి, కట్ట రాంపూర్ కరీంనగర్**

రెక్కలను నమ్ముకొని రోజంతా కష్టం చేస్తేనే ఓ పేద కుటుంబం గడుస్తుంది. సమాజంలో నిలబడుతుంది. ఉన్నంతలో పిల్లల చదువైనా, మరే అవసరమైనా తీరుతుంది. కానీ ఆ ఇంటి పెద్దకు అనుకోకుండా ఏమైనా జరిగితే ఆ ఇల్లు ఆగమవుతుంది. రోడ్డున పడుతుంది. అప్పటిదాకా ఓ మాదిరి బతికిన కుటుంబమైనా.. ఏ ఆధారం లేక, ఆదరించే, ఆదుకునేవాళ్లు లేక పాతాళానికి పడిపోతుంది. ఇలాంటి కుటుంబాలకు ఓ ధైర్యాన్ని, ఓ ఆర్థిక అండను ఇచ్చేందుకు బీఆర్ఎస్ మరో విప్లవాత్మక పథకాన్ని తెస్తున్నది. రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ రైతు బీమా తరహాలో 'కేసీఆర్ బీమా.. ప్రతి ఇంటికి ధీమా'ను అమలు చేస్తామని తన ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. వ్యక్తి ఏ కారణంతో చనిపోయినా కుటుంబానికి రూ.5లక్షల బీమా వర్తింపజేస్తామని చెబుతుండగా, ఈ పథకంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో దాదాపు 10 లక్షల కుటుంబాలకు భరోసా దొరుకనున్నది.

**- కరీంనగర్, అక్టోబర్ 19 (నమస్తే తెలంగాణ)**

..వివరాలు 12లో

# అవ్వా.. ఆశీర్వదించు



మానకొండూర్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్ గురువారం ఇల్లంతకుంట మండలం పత్తికుంటపల్లిలో ప్రచారం చేశారు. గ్రామంలో ఓట్లు అభ్యర్థించగా, భారీ మెజార్టీతో గెలిపిస్తామంటూ గ్రామస్తులు జైకొట్టారు. ఓ చోట రోడ్డు పక్కన వృద్ధులు కనిపించగా, ఎమ్మెల్యే వారి దగ్గరికి వెళ్లి ఆప్యాయంగా పలుకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. 'అవ్వా.. ఆశీర్వదించు' అని అడుగగా, 'బిడ్డా మా ఓటు మీకే. మళ్లీ నువ్వే గెలుస్తవ్' అంటూ దీవించారు.

**- ఇల్లంతకుంట, సెప్టెంబర్ 19**

# జాతీయ యోగాలో పతకాల పంట పండించాలి

- రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్
- ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న కరీంనగర్
- ద్వితీయ, తృతీయ స్థానాల్లో రంగారెడ్డి, మహబూబ్‌నగర్
- ముగిసిన రాష్ట్రస్థాయి యోగా చాంపియన్‌షిప్ పోటీలు




కరీంనగర్: ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న కరీంనగర్ జిల్లా జట్టు క్రీడాకారులకు ట్రోఫీని అందిస్తున్న రాష్ట్ర సివిల్ సప్లయీస్ కార్పొరేషన్ చైర్మన్ రవీందర్‌సింగ్

.. 2లో

# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- రూ.వెయ్యి కోట్లతో పనులు చేస్తా
- మరో సిద్దిపేటలా మారుస్తా
- మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆరే
- హుజూరాబాద్‌లో గులాబీ జెండా ఎగరడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- హుజూరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, మండలి విప్, పాడి కౌశిక్‌రెడ్డి
- తొమ్మిది గ్రామాల ముఖ్య కార్యకర్తలతో సమావేశం



వీణవంక: దేశాయిపల్లిలో మాట్లాడుతున్న మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి